
కుషాయిగూడలో బతుకమ్మను తీసుకువస్తున్న మహిళలు


కాప్రాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బోడుప్పల్ ద్వారకానగర్‌లో బతుకమ్మలతో మహిళలు

## బతుకమ్మ సంబురం..

ఉప్పల్ నియోజకవర్గంలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి . ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, గడ్డిపూలతో పాటు బంతి, చామంతి పూలతో భక్తి శ్రద్ధలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు సాయంత్రం వేళ కూడళ్లలో ఒకచోట ఉంచి.. బతుకమ్మల చుట్టూ చప్పట్లతో తిరుగుతూ.. పాటలు పాడుతూ సందడి చేశారు.

**– ఉప్పల్ జోన్ బృందం, అక్టోబర్ 14**


హబ్సిగూడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


రామంతాపూర్ ఆర్టీసీ కాలనీలో ..


బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మతో తరలివస్తున్న చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


కాప్రాలో బతుకమ్మలతో కార్పొరేటర్ స్వర్ణరాజు, మహిళలు


మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీలో బకమ్మ ఆడుతున్న విద్యార్థినులు


సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్మారెడ్డిని, ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డిని కలిసి.. వారిని శాలువాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు ఇంద్రయ్య, రాజ్‌కుమార్, బోడాసు లక్ష్మీనారాయణ, బాషా, రహీం తదితరులు

–కాప్రా, అక్టోబర్ 14


నాచారంలో బతుకమ్మలతో మహిళలు..

## మరోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

అంబర్‌పేట, అక్టోబర్ 14: అంబర్‌పేటలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు.

## దుర్గామాత పూజలకు ఆహ్వానం..



ఉప్పల్ డివిజన్‌లోని లక్ష్మీనారాయణకాలనీలో ఆదివారం నిర్వహించే దుర్గామాత పూజ, అన్నదాన కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ శనివారం బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్మారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిప్పని సంపత్, మైఖల్ రాజు, లడ్డు, వంశీ, అజ్జు, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

**– ఉప్పల్, అక్టోబర్ 14**

## అమావాస్య పూజలు..


హోమంలో బండారి లక్మారెడ్డి, తదితరులు

ఉప్పల్, అక్టోబర్ 14 : అమావాస్యను పురస్కరించుకొని శనివారం ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ భగాయత్‌లోని కాలభైరవ ఆలయంలో హోమం, అభిషేకం, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్మారెడ్డి హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల మహేందర్, కమ్మ లక్ష్మణ్, శామీర్‌పేట వినోద్‌రెడ్డి, బొమ్మల సుధాకర్, రాకేష్‌రెడ్డి, ఉపేందర్, బొట్టు వెంకట్, ఈగ సంతోష్, రమాకా ంత్‌రెడ్డి, నిరంజన్‌చారి, మంద శేఖర్, చంద్రారెడ్డి, నరసింహారెడ్డి, బుచ్చిరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## నేడు ఉచితంగా మొక్కలు, పక్షిగూళ్ల పంపిణీ

కాప్రా, అక్టోబర్ 14 : కాప్రా డివిజన్, ఈశ్వరిపురి కాలనీ హైటెన్షన్‌రోడ్డులో గణేశ్ మార్బుల్స్ వెనుక ఉన్న మున్సిపల్ పార్కు ఆవరణలో ప్రముఖ పర్యావరణవేత్త నంబూరి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఉచితంగా మొక్కలు, పక్షి గూళ్లు, నీళ్ల కుండీల పంపిణీ కార్యక్రమం ఉంటుందని పర్యావరణ వేత్త కృష్ణంరాజు తెలిపారు. ఇందులో భాగంగా మారేడు, నేరేడు, ఉసిరి, పనస మొక్కలతో పాటు పక్షి గూళ్లను ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9989183004 లో సంప్రదించాలని సూచించారు.

## వాసవీమిత్ర మండలి కృషి హర్షణీయం


ఈసీఐఎల్ చౌరస్తాలో వృద్ధురాలికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రతినిధులు

చర్లపల్లి, ఆక్టోబర్ 14 : పేదల సంక్షేమం కోసం వాసవీ మిత్ర మండలి ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమని క్రాంతి కోఆప్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ పబ్బా బాలయ్య గుప్తా పేర్కొన్నారు. శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా వాసవీమిత్ర మండలి ఆధ్వర్యంలో అమవాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టి .. పేద వృద్ధురాలు మాలే వరమ్మకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వాసవిమిత్ర మండలి ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ మిత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది నాగరాజుగుప్తా, శ్రీనివాస్, కోశాధికారి తిరుమలేశ్, ప్రతినిధులు గంప కృష్ణ, చక్రపాణి గుప్తా, సంతోష్‌గుప్తా, నవీన్, శ్రీనివాస్, భగవాన్, వేణు, జగదీశ్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.